11-09-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు తండ్రి వద్దకు మీ క్యారెక్టర్స్ ను తీర్చిదిద్దుకునేందుకు వచ్చారు, మీరు ఇప్పుడు దైవీ క్యారెక్టర్స్ ను తయారుచేసుకోవాలి"

ప్రశ్న:- పిల్లలైన మీకు కళ్ళు మూసుకొని కూర్చోకూడదు అని ఎందుకు చెప్పడం జరుగుతుంది?

జవాబు:- ఎందుకంటే దృష్టితో సంతృప్తిపరిచే తండ్రి మీ సమ్ముఖముగా ఉన్నారు. ఒకవేళ కళ్ళు మూసుకుని ఉన్నట్లయితే సంతృప్తులుగా ఎలా అవుతారు. స్కూల్లో కళ్ళు మూసుకొని కూర్చోరు. కళ్ళు మూసుకుంటే బద్ధకం వస్తుంది. పిల్లలైన మీరైతే స్కూల్లో చదువుకుంటున్నారు, ఇది సంపాదనకు ఆధారము. లక్షల పదమాల సంపాదన జరుగుతుంది, చదువులో బద్ధకము, ఉదాసీనత రాకూడదు.

ఓం శాంతి. మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు తండ్రి అర్థం చేయిస్తారు. ఆత్మిక తండ్రి పరంధామం నుండి వచ్చి మనల్ని చదివిస్తున్నారు అని అయితే పిల్లలకు తెలుసు. ఏమి చదివిస్తున్నారు? తండ్రితో ఆత్మ యొక్క యోగాన్ని జోడించడం నేర్పిస్తారు, దానినే స్మృతియాత్ర అని అంటారు. వారు ఇది కూడా తెలియజేసారు - తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ, మధురమైన ఆత్మిక పిల్లలూ, మీరు పవిత్రముగా అయి మన పవిత్ర శాంతిధామములోకి చేరుకుంటారు. ఇది ఎంత సహజమైన వివరణ. స్వయాన్ని ఆత్మగా భావించండి మరియు మీ ప్రియతముడైన అనంతమైన తండ్రిని స్మృతి చేయండి, తద్వారా మీ జన్మ-జన్మాంతరాల పాపాలేవైతే ఉన్నాయో అవి భస్మమవుతూ ఉంటాయి. దీనినే యోగాగ్ని అని అంటారు. ఇది భారత్ యొక్క ప్రాచీన రాజయోగము, దీనిని తండ్రే ప్రతి 5000 సంవత్సరాల తర్వాత వచ్చి నేర్పిస్తారు. అనంతమైన తండ్రే భారత్ లోకి, ఈ సాధారణ తనువులోకి వచ్చి పిల్లలైన మీకు అర్థం చేయిస్తారు. ఈ స్మృతి ద్వారానే మీ జన్మ-జన్మాంతరాల పాపాలు అంతమవుతాయి ఎందుకంటే తండ్రి పతిత-పావనుడు మరియు సర్వశక్తివంతుడు. మీ ఆత్మ యొక్క బ్యాటరీ ఇప్పుడు తమోప్రధానముగా అయిపోయింది. ఎవరైతే సతోప్రధానముగా ఉండేవారో వారిని ఇప్పుడు మళ్ళీ సతోప్రధానముగా ఎలా తయారుచేయాలి, తద్వారా మీరు సతోప్రధాన ప్రపంచములోకి లేక శాంతిధామమైన ఇంటికి వెళ్ళగలుగుతారు. పిల్లలు ఈ విషయాన్ని చాలా బాగా గుర్తుంచుకోవాలి. తండ్రి పిల్లలకు ఈ డోస్ ను ఇస్తారు. ఈ స్మృతియాత్రను లేస్తూ-కూర్చుంటూ, నడుస్తూ-తిరుగుతూ మీరు చేయగలరు. ఎంత వీలైతే అంత గృహస్థ వ్యవహారములో ఉంటూ కమలపుష్ప సమానముగా, పవిత్రముగా ఉండాలి. తండ్రిని కూడా స్మృతి చేయాలి మరియు దానితోపాటు దైవీ గుణాలను కూడా ధారణ చేయాలి ఎందుకంటే ప్రపంచంలోని వారివైతే ఆసురీ క్యారెక్టర్స్. పిల్లలైన మీరు దైవీ క్యారెక్టర్స్ ను తయారుచేసుకునేందుకు ఇక్కడకు వచ్చారు. ఈ లక్ష్మీ-నారాయణుల క్యారెక్టర్స్ చాలా మధురముగా ఉండేవి. భక్తి మార్గములో వారి మహిమయే గానం చేయబడింది. భక్తి మార్గము ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఇది కూడా ఎవరికీ తెలియదు. ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు, అంతేకాక ఈ రావణ రాజ్యం ఎప్పటి నుండి ప్రారంభమైందో, అది కూడా ఇప్పుడు అర్థం చేసుకున్నారు. పిల్లలైన మీరు ఈ జ్ఞానమంతటినీ బుద్ధిలో ఉంచుకోవాలి. మనము జ్ఞానసాగరుడైన ఆత్మిక తండ్రికి పిల్లలమని, ఇప్పుడు ఆత్మిక తండ్రి మనల్ని చదివించేందుకు వస్తారు అని మీకు తెలుసు. వీరేమీ సామాన్యమైన తండ్రి కారని కూడా మీకు తెలుసు. వీరు ఆత్మిక తండ్రి, వీరు మనల్ని చదివించేందుకు వచ్చారు. వారి నివాస స్థానము సదా బ్రహ్మలోకములోనే ఉంటుంది. లౌకిక తండ్రి అయితే అందరికీ ఇక్కడే ఉన్నారు. పిల్లలు ఈ విషయాన్ని తమ నిశ్చయములో బాగా ఉంచుకోవాలి, అదేమిటంటే - ఆత్మలైన మమ్మల్ని చదివించేవారు పరమపిత పరమాత్మ, వారు అనంతమైన తండ్రి. భక్తి మార్గములో లౌకిక తండ్రి ఉన్నప్పటికీ కూడా పరమపిత పరమాత్మను పిలుస్తారు. వారి యథార్థమైన నామము ఒక్కటే - శివ. తండ్రి స్వయంగా అర్థం చేయిస్తున్నారు - మధురాతి మధురమైన పిల్లలూ, నాకు శివ అన్న పేరు ఒక్కటే ఉంది. అనేక నామాలతో అనేక మందిరాలను తయారుచేసారు కానీ అవన్నీ భక్తి మార్గపు సామాగ్రియే. నా యథార్థ నామము ఒక్క శివ. పిల్లలైన మిమ్మల్ని ఆత్మ అనే అంటారు, సాలిగ్రామాలు అన్నా పర్వాలేదు. అనేకానేక సాలిగ్రామాలు ఉన్నాయి. శివుడు ఒక్కరే. వారు అనంతమైన తండ్రి, మిగిలినవారంతా పిల్లలు. ఇంతకుముందు హద్దులోని పిల్లలైన మీరు, హద్దులోని తండ్రి వద్ద ఉండేవారు. జ్ఞానమైతే ఉండేది కాదు. ఇకపోతే అనేక రకాల భక్తిని చేస్తూ ఉండేవారు. అర్ధకల్పం భక్తి చేసారు, ద్వాపరము నుండి మొదలుకొని భక్తి ప్రారంభమవుతుంది. రావణ రాజ్యం కూడా ప్రారంభమయ్యింది. ఇది చాలా సహజమైన విషయము. కానీ ఇంతటి సహజమైన విషయాన్ని కూడా ఎంతో కష్టంగా అర్థం చేసుకుంటారు. రావణ రాజ్యం ఎప్పటి నుండి ప్రారంభమవుతుంది, ఇది కూడా ఎవ్వరికీ తెలియదు. తండ్రే జ్ఞానసాగరుడు అని మధురమైన పిల్లలైన మీకు తెలుసు. వారి వద్ద ఏదైతే ఉందో దానిని వారు వచ్చి పిల్లలకు ఇస్తారు. శాస్త్రాలైతే భక్తి

మార్గానికి చెందినవి.

ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు - జ్ఞానము, భక్తి, ఆ తర్వాత వైరాగ్యము. ఈ మూడూ ముఖ్యమైనవి. సన్యాసులకు కూడా -జ్ఞానము, భక్తి మరియు వైరాగ్యము ఉన్నాయని తెలుసు. కానీ సన్యాసులది తమ హద్దులోని వైరాగ్యము. వారు అనంతమైన వైరాగ్యాన్ని నేర్పించలేరు. వైరాగ్యము రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి హద్దులోనిది, ఇంకొకటి అనంతమైనది. అది హఠయోగీ సన్యాసుల వైరాగ్యము. ఇది అనంతమైన వైరాగ్యము. మీది రాజయోగము. వారు ఇళ్ళు-వాకిళ్ళను వదిలి అడవుల్లోకి వెళ్ళిపోతారు కావున వారికి సన్యాసులు అన్న పేరు వస్తుంది. హఠయోగులు పవిత్రముగా ఉండేందుకు ఇళ్ళు-వాకిళ్ళను వదిలేస్తారు. అది కూడా మంచిదే. తండ్రి అంటారు - భారత్ అయితే ఎంతో పవిత్రముగా ఉండేది. ఇంతటి పవిత్ర ఖండము ఇంకేదీ ఉండదు. భారత్ కైతే ఎంత ఉన్నతమైన మహిమ ఉంది, దాని గురించి స్వయం భారతవాసులకే తెలియదు. తండ్రిని మర్చిపోయిన కారణంగా అన్నింటినీ మర్చిపోతారు అనగా నాస్తికులుగా, అనాథలుగా అయిపోతారు. సత్యయుగములో ఎంతటి సుఖ-శాంతులు ఉండేవి. ఇప్పుడు ఎంతటి దుఃఖము-అశాంతి ఉన్నాయి. మూలవతనమైతే శాంతిధామము, అక్కడ ఆత్మలమైన మనం ఉంటాము. ఆత్మలు అనంతమైన పాత్రను అభినయించేందుకు తమ ఇంటి నుండి ఇక్కడకు వస్తారు. ఇప్పుడు ఇది పురుషోత్తమ సంగమయుగము, ఇప్పుడు కొత్త ప్రపంచములోకి తీసుకువెళ్ళేందుకు అనంతమైన తండ్రి వస్తారు. తండ్రి వచ్చి ఉత్తమోత్తములుగా తయారుచేస్తారు. ఉన్నతోన్నతమైనవారు భగవంతుడే అని అంటారు. కానీ వారు ఎవరు, అలా ఎవరిని అంటారు, ఇదేమీ అర్థం చేసుకోరు. ఒక పెద్ద లింగాన్ని పెట్టేసారు. వారు నిరాకార పరమాత్మ అని భావిస్తారు. వారు ఆత్మలైన మన తండ్రి అని కూడా అర్థం చేసుకోరు, కేవలం వారికి పూజ చేస్తారు. ఎల్లప్పుడూ శివబాబా అనే అంటారు, రుద్రబాబా లేక బబుల్ నాథ్ బాబా అని అనరు. మీరు ఇలా వ్రాస్తారు కూడా - శివబాబా గుర్తున్నారా? వారసత్వము గుర్తుందా? ఈ స్లోగన్ ను ఇంటింటిలోనూ పెట్టాలి - శివబాబాను స్మృతి చేసినట్లయితే పాపాలు భస్మమవుతాయి ఎందుకంటే పతిత-పావనుడు ఒక్క తండ్రే. ఈ పతిత ప్రపంచములోనైతే పావనులు ఒక్కరు కూడా ఉండరు. పావన ప్రపంచములో మళ్ళీ పతితులు ఒక్కరు కూడా ఉండరు. శాస్త్రాలలోనైతే అన్నిచోట్లా పతితులు ఉన్నట్లుగానే వ్రాసేసారు. త్రేతాలో కూడా రావణుడు ఉండేవాడని, సీత అపహరించబడిందని అంటారు. శ్రీకృష్ణునితోపాటు కంసుడు, జరాసంధుడు, హిరణ్యకశ్యపుడు మొదలైనవారిని చూపించారు. శ్రీకృష్ణునిపై కళంకాలను మోపారు. ఇప్పుడు సత్యయుగములో ఇవేవీ జరగవు. ఎన్ని అసత్యమైన కళంకాలను మోపారు. తండ్రిపై కూడా కళంకాలను మోపారు, అలాగే దేవతలపై కూడా కళంకాలను మోపారు. అందరి గ్లానినీ చేస్తూ ఉంటారు. ఇప్పుడు తండ్రి చెప్తున్నారు, ఈ స్మృతియాత్ర ఆత్మలను పవిత్రముగా చేసేటువంటిది. పావనంగా అయి మళ్ళీ పావన ప్రపంచములోకి వెళ్ళాలి. తండ్రి 84 జన్మల చక్రాన్ని కూడా అర్థం చేయిస్తారు. ఇప్పుడు ఇది మీ అంతిమ జన్మ, మళ్ళీ ఇంటికి వెళ్ళాలి. ఇంటికి (పరంధామానికి) శరీరమైతే వెళ్ళదు. ఆత్మలందరూ వెళ్ళాలి, అందుకే మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలూ - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ కూర్చోండి, దేహముగా భావించకండి. ఇతర సత్సంగాలలోనైతే మీరు దేహాభిమానులుగా కూర్చుంటారు. ఇక్కడ తండ్రి అంటారు, దేహీ-అభిమానులుగా అయి కూర్చోండి. నాలో ఏ విధముగా ఈ సంస్కారాలున్నాయో, నేను ఏ విధముగా జ్ఞానసాగరుడినో... పిల్లలైన మీరు కూడా అలా తయారవ్వాలి. అనంతమైన తండ్రి మరియు హద్దు తండ్రికి మధ్యన ఉన్న వ్యత్యాసాన్ని కూడా తెలియజేస్తారు. అనంతమైన తండ్రి కూర్చొని మీకు మొత్తం జ్ఞానమంతటినీ అర్థం చేయిస్తారు. ఇంతకుముందు అది మీకు తెలియదు. ఇప్పుడు సృష్టిచక్రము ఎలా తిరుగుతుంది, దాని ఆదిమధ్యాంతాలూ మరియు చక్రము యొక్క ఆయువు ఎంత, ఇవన్నీ తెలియజేస్తారు. భక్తి మార్గములోనైతే కల్పము ఆయువును లక్షల సంవత్సరాలు అని చెప్పి ఘోర అంధకారములో పడేసారు. కిందకు దిగజారుతూనే వచ్చారు. ఎంతగా మనము భక్తి చేస్తామో అంతగా తండ్రిని కిందకు లాగుతామని, తండ్రి వచ్చి మనల్ని పావనంగా తయారుచేస్తారు అని అంటారు కూడా కదా. తండ్రిని కిందకు లాగుతారు ఎందుకంటే పతితులుగా ఉన్నారు, చాలా దుఃఖితులుగా అయిపోతారు. అందుకే మేము తండ్రిని పిలుస్తాము అని అంటారు. పూర్తిగా దుఃఖితులుగా, తమోప్రధానులుగా అయిపోయారని తండ్రి కూడా గమనిస్తారు, 5000 సంవత్సరాలు పూర్తయ్యాయి, అప్పుడు వారు మళ్ళీ వస్తారు. ఈ చదువేమీ ఈ పాత ప్రపంచం కొరకు కాదు. మీ ఆత్మ ధారణ చేసి తనతోపాటు తీసుకువెళ్తుంది. ఏ విధంగా నేను జ్ఞానసాగరుడినో అలా మీరు కూడా జ్ఞాన నదులు. ఈ జ్ఞానమేమీ ఈ ప్రపంచం కొరకు కాదు. ఇది ఛీ-ఛీ ప్రపంచము, ఛీ-ఛీ శరీరము. దీనిని ఇక వదిలివేయాలి. శరీరమైతే ఇక్కడ పవిత్రమవ్వదు. నేను ఆత్మల తండ్రిని. ఆత్మలనే పవిత్రముగా తయారుచేయడానికి వచ్చాను. ఈ విషయాలను మనుష్యులు ఏమాత్రమూ అర్థం చేసుకోలేరు, పూర్తిగా రాతిబుద్ధి కలవారిగా, పతితులుగా ఉన్నారు, అందుకే పతిత-పావనా... అని గానం చేస్తారు. ఆత్మయే పతితముగా అయ్యింది. ఆత్మయే అన్నీ చేస్తుంది. భక్తిని కూడా ఆత్మయే చేస్తుంది, శరీరాన్ని కూడా ఆత్మయే

తీసుకుంటుంది.

ఇప్పుడు తండ్రి అంటారు, నేను ఆత్మలైన మిమ్మల్ని తీసుకువెళ్ళేందుకు వచ్చాను. అనంతమైన తండ్రినైన నేను ఆత్మలైన మీరు పిలవడంతో వచ్చాను. మీరు ఎంతగా పిలిచారు. ఇప్పటివరకూ కూడా ఇంకా పిలుస్తూనే ఉంటారు - ఓ పతిత పావనా, ఓ గాడ్ ఫాదర్, మీరు వచ్చి ఈ పాత ప్రపంచము యొక్క దుఃఖాల నుండి, అసురత్వము నుండి మమ్మల్ని విముక్తులుగా చేయండి, తద్వారా మేమందరమూ ఇంటికి వెళ్ళిపోతాము అని. మన ఇల్లు ఎక్కడ ఉంది, ఇంటికి ఎలా వెళ్తాము, ఎప్పుడు వెళ్తాము అన్నది ఇంకెవ్వరికీ తెలియదు. ముక్తిలోకి వెళ్ళేందుకు ఎంతగా కష్టపడుతూ ఉంటారు, ఎంతమంది గురువులను ఆశ్రయిస్తారు. జన్మ-జన్మాంతరాలుగా ఇలా కష్టపడుతూ వచ్చారు. ఆ గురువులకు జీవన్ముక్తి యొక్క సుఖము గురించి తెలియనే తెలియదు. వారు ముక్తిని కోరుకుంటారు. విశ్వములో శాంతి ఎలా ఏర్పడుతుంది? అని అంటారు కూడా. సన్యాసులకు కూడా ముక్తిని గురించే తెలుసు. వారికి జీవన్ముక్తిని గురించి తెలియదు. కానీ ముక్తి-జీవన్ముక్తి, ఈ రెండు వారసత్వాలనూ తండ్రే ఇస్తారు. మీరు ఎప్పుడైతే జీవన్ముక్తిలో ఉంటారో అప్పుడు మిగిలినవారంతా ముక్తిలోకి వెళ్ళిపోతారు. ఇప్పుడు పిల్లలైన మీరు ఈ విధంగా అయ్యేందుకు జ్ఞానాన్ని తీసుకుంటున్నారు. మీరే అందరికన్నా ఎక్కువ సుఖాన్ని చూసారు, మళ్ళీ అందరికన్నా ఎక్కువ దుఃఖాన్ని కూడా మీరే చూసారు. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము వారైన మీరే మళ్ళీ ధర్మభ్రష్టులుగా, కర్మభ్రష్టులుగా అయ్యారు. మీరు పవిత్ర ప్రవృత్తి మార్గమువారిగా ఉండేవారు, ఈ లక్ష్మీ-నారాయణులు పవిత్ర ప్రవృత్తి మార్గానికి చెందినవారు. ఇళ్ళు-వాకిళ్ళను వదిలివేయడం, ఇది సన్యాసుల ధర్మము. సన్యాసులు కూడా మొదట బాగుండేవారు. మీరు కూడా మొదట చాలా బాగుండేవారు, ఇప్పుడు తమోప్రధానముగా అయిపోయారు. తండ్రి అంటారు, ఇదంతా డ్రామా ఆట. తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఈ చదువు కొత్త ప్రపంచం కొరకు చదువుకునే చదువు. పతిత శరీరములోకి, పతిత ప్రపంచములోకి డ్రామానుసారంగా మనం మళ్ళీ 5000 సంవత్సరాల తర్వాత రావలసి ఉంటుంది. కల్పము లక్షల సంవత్సరాలూ కాదు, అలాగే నేను సర్వవ్యాపినీ కాను. ఇలా మీరు నన్ను గ్లాని చేస్తూ వచ్చారు, అయినా కానీ నేను మీపై ఎంతటి ఉపకారము చేస్తాను. శివబాబాను ఎంతగా గ్లాని చేసారో అంతగా ఇంకెవరినీ చేయలేదు. ఏ తండ్రి అయితే మిమ్మల్ని విశ్వాధిపతులుగా తయారుచేస్తారో వారి గురించి మీరు వారు సర్వవ్యాపి అని అంటూ ఉంటారు. ఎప్పుడైతే గ్లాని కూడా హద్దు మీరిపోతుందో అప్పుడు మళ్ళీ నేను వచ్చి ఉపకారం చేస్తాను. ఇది పురుషోత్తమ సంగమయుగము, కళ్యాణకారీ యుగము. ఈ సమయంలో మిమ్మల్ని పవిత్రముగా తయారుచేయడానికి నేను వస్తాను. పావనంగా తయారుచేసే ఎంతటి సహజమైన యుక్తిని తెలియజేస్తారు. మీరు భక్తి మార్గములో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు, స్నానాలు చేయడానికి కూడా చెరువులలోకి వెళ్తారు, దీని ద్వారా పావనంగా అయిపోతాము అని భావిస్తారు. ఇప్పుడు ఆ నీరు ఎక్కడ మరియు పతిత-పావనుడైన తండ్రి ఎక్కడ. అదంతా భక్తి మార్గము, ఇది జ్ఞాన మార్గము. మనుష్యులు ఎంతటి ఘోర అంధకారములో ఉన్నారు. కుంభకర్ణుని నిద్రలో నిద్రిస్తూ ఉన్నారు. ఇది మీకు తెలుసు - వినాశ కాలే విపరీత బుద్ధి వినశ్యంతి అన్న గాయనము కూడా ఉంది. ఇప్పుడు నంబరువారు పురుషార్థానుసారముగా మీకు ప్రీతి బుద్ధి ఉంది, అదీ పూర్తిగా లేదు ఎందుకంటే మాయ ఘడియ, ఘడియ మరపింపజేస్తుంది. ఇది పంచ వికారాల యుద్ధము. పంచ వికారాలను రావణుడు అని అంటారు. రావణుడిపై గాడిద తలను చూపిస్తారు.

బాబా ఈ విషయాన్ని కూడా అర్థం చేయించారు - స్కూల్లో ఎప్పుడూ కళ్ళు మూసుకొని కూర్చోవడం జరుగదు. భక్తి మార్గములో వారు భగవంతుడిని స్మృతి చేయడానికి కళ్ళు మూసుకొని కూర్చోండి అని శిక్షణను ఇస్తారు. ఇక్కడైతే తండ్రి అంటారు, ఇది స్కూల్. దృష్టి ద్వారా సంతృప్తి పరుస్తారు... అని విన్నారు కూడా. వీరు ఇంద్రజాలికుడు అని అంటారు. అరే, ఆ గాయనము కూడా ఉంది కదా. దేవతలు కూడా దృష్టి ద్వారా సంతృప్తి చెందుతారు. దృష్టి ద్వారా మనుష్యులను దేవతలుగా తయారుచేసేవారు మరి ఇంద్రజాలికుడే కదా. తండ్రి కూర్చొని బ్యాటరీని చార్జ్ చేస్తుంటే మరి పిల్లలు కళ్ళు మూసుకుని కూర్చుంటే దానినేమంటారు! స్కూల్లో కళ్ళు మూసుకుని కూర్చోరు, లేదంటే బద్ధకం వస్తుంది. చదువు సంపాదనకు ఆధారము. లక్షల, పదమాల సంపాదన ఉంటుంది. సంపాదనలో ఎప్పుడూ ఆవలించరు. ఇక్కడ ఆత్మలను తీర్చిదిద్దాలి. ఇక్కడ ఈ లక్ష్యము-ఉద్దేశ్యము ఉంది. వారి రాజధానిని చూడాలంటే దిల్వాడా మందిరములోకి వెళ్ళండి. అది జడమైనది మరియు ఇది చైతన్యమైన దిల్వాడా మందిరము. దేవతలు కూడా ఉన్నారు, స్వర్గము కూడా ఉంది. సర్వుల సద్గతిదాత ఆబూలోకే వస్తారు, అందుకే అన్నింటికన్నా పెద్ద తీర్థ స్థానము ఆబూయే. ధర్మ స్థాపకులు లేక గురువులు ఎవరైతే ఉన్నారో వారందరి సద్గతిని తండ్రి ఇక్కడకు వచ్చి చేస్తారు. ఇది అన్నింటికన్నా పెద్ద తీర్థము, కానీ గుప్తముగా ఉంది. దీని గురించి ఎవరికీ తెలియదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ సంస్కారాలైతే తండ్రిలో ఉన్నాయో, ఆ సంస్కారాలనే ధారణ చేయాలి. తండ్రి సమానంగా జ్ఞాన సాగరులుగా అవ్వాలి. దేహీ-అభిమానులుగా అయి ఉండే అభ్యాసం చేయాలి.

2. ఆత్మా రూపీ బ్యాటరీని సతోప్రధానముగా చేసుకునేందుకు నడుస్తూ-తిరుగుతూ స్మృతియాత్రలో ఉండాలి. దైవీ క్యారెక్టర్స్ ను ధారణ చేయాలి. చాలా-చాలా మధురంగా అవ్వాలి.

వరదానము:- త్రికాలదర్శిగా అయ్యి దివ్యబుద్ధి అనే వరదానాన్ని కార్యములో వినియోగించే సఫలతా సంపన్న భవ

బాప్ దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ దివ్యబుద్ధి యొక్క వరదానాన్ని ఇచ్చారు. దివ్య బుద్ధి ద్వారానే తండ్రిని, స్వయాన్ని మరియు మూడు కాలాలను స్పష్టంగా తెలుసుకోగలరు. సర్వ శక్తులనూ ధారణ చెయ్యగలరు. దివ్యబుద్ధి కల ఆత్మ ఏ సంకల్పమునైనా కర్మలోకి మరియు వాణిలోకి తీసుకొచ్చే కన్నా ముందు, ప్రతి మాట మరియు కర్మ యొక్క మూడు కాలాలనూ తెలుసుకొని ప్రాక్టికల్ లోకి వస్తుంది. వారి ముందు వర్తమానము ఎంతైతే స్పష్టంగా ఉంటుందో, భూత మరియు భవిష్య కాలాలు అంతే స్పష్టంగా ఉంటాయి. అటువంటి దివ్యబుద్ధి కలవారు త్రికాలదర్శులుగా ఉన్న కారణంగా సదా సఫలతా సంపన్నులుగా అవుతారు.

స్లోగన్:- సంపూర్ణ పవిత్రతను ధారణ చేసేవారే పరమానందాన్ని అనుభవం చెయ్యగలరు.